

https://amaravathivelugu.com

RNI No. : APTEL/2022/85169

అమరావతి వెలుగు

సంచలన తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

పాత్రికేయులుగా పని చేయాలన్న ఉత్సాహం
మీ ప్రాంత స్థితిగతులపై అవగాహన
తెలుగులో రాయగలిగిన భాషా పరిజ్ఞానం ఉన్న
ఔత్సాహికులకు ఇదే మా ఆహ్వానం

అనంతపురం జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాల్లో
న్యూస్ కంట్రీబ్యూటర్లు కావలెను.
విషయ పరిజ్ఞానంతో పాటు సామాజిక,
రాజకీయ అవగాహన కలిగి స్థానికులై ఉండాలి.
వివరాలకు సంప్రదించండి :
జానపాటి వెంకట రమేష్ బాబు ఎడిటర్
9440814576

సంపుటి : 04 సంచిక : 193 ప్రచురణ : శ్రీ సత్యసాయి/అనంతపురం ఎడిటర్ : జానపాటి వెంకట రమేష్ బాబు శనివారం, నవంబరు 14, 2026 పేజీలు : 4 వెల : ₹2/-

Circulated at Guntur, Palnadu, Bapatla, Chittoor, Tirupati, Madanapalli, Kurnool, Nandyal, Visakapatnam, Vijayawada, Kadikana, Kadapa, Nellore, Rajamendravaram



హైదరాబాద్‌లో ఐటీని అభివృద్ధి చేసిన..

ఘనత చంద్రబాబుదే..!!

- అనేక కంపెనీలు రాష్ట్రప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకోవడం చాలా సంతోషం
- చంద్రబాబు ఎప్పుడూ భవిష్యత్తు గురించే ఆలోచిస్తారు..
- ఇంధన కొరత గురించి ఆలోచించే..సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నారు..
- రూఫ్‌టాప్ సోలార్‌లో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శమని పొగిడిన మంత్రి

విశాఖపట్నం : హైదరాబాద్ ఐటీని అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుదే అని కేంద్ర పునరుత్పాదక ఇంధన శాఖా మంత్రి ప్రహ్లాద్ జోషి పేర్కొన్నారు. ఈ మేరకు విశాఖపట్నంలో నిర్వహించిన 31 వ అంతర్జాతీయ భాగస్వామ్య సదస్సులో పాల్గొన్న కేంద్రమంత్రి.. సీఎం చంద్ర బాబు విజన్‌ను కొనియాడారు. విశాఖ పట్నంలో నవంబర్ 12, 13వ తేదీల్లో నిర్వహించిన సీఐఐ సదస్సులో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి పాల్గొన్నారు. ఈ సదస్సులో అనేక కంపెనీలు రాష్ట్రప్ర భుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. చంద్రబాబు ఎప్పుడూ భవిష్యత్తు గురించే ఆలోచిస్తారని.. హైదరాబాద్‌లో ఐటీని అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుదేనని మంత్రి కొనియాడారు. విజనరీ సీఎం చంద్రబాబు.. ఇంధన కొరత గురించి ఆలోచించే.. సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నారని ప్రహ్లాద్ జోషి పేర్కొన్నారు. రూఫ్‌టాప్ సోలార్‌లో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శమని మంత్రి పొగిడారు.



అమరావతిలో ఒబెరాయ్ గ్రూప్ లగ్జరీ హోటల్

ఏర్పాటుకు ఒప్పందం

తుళ్లూరు: రాజధాని అమరావతిలో ఒబెరాయ్ గ్రూప్ ఆధ్వర్యంలో ఫైవ్ స్టార్ లగ్జరీ హోటల్ ఏర్పాటుకు ఒప్పందం జరిగింది. విశాఖపట్నంలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఈ మేరకు సీఎం చంద్రబాబు సమక్షంలో సీఆర్‌డీఏ అధికారులు, ఒబెరాయ్ గ్రూప్ (ఈఐహెచ్ లిమిటెడ్) ప్రతినిధుల మధ్య ఎంఓయూ కుదిరింది. దీని ద్వారా రూ.174 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. అమరావతిలో యువతకు 150 ప్రత్యక్ష, 250 పరోక్ష ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఈ కార్యక్రమంలో మంత్రులు నారాయణ, టీజీ భరత్, బీసీ జనార్దన్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

2

బెంగళూరులో రూ.15 వేల కోట్ల అభివృద్ధి పనులకు

ప్రధాని మోదీ శ్రీకారం..

కర్ణాటకకు కీలక ప్రాజెక్టులు!



పోర్టులు చాలా... కీలకం..!!

పొడవైన తీరం, పోర్టులతో ఏపీకి చాలా ఉపయోగం

ఏపీలో పోర్టులను మరింత అభివృద్ధి చేస్తున్నాం

- హైవేలు, గ్రీన్‌ఫీల్డ్ కారిడార్లు ఏపీ అభివృద్ధిలో ఎంతో ఉపయోగంగా మారాయి
- ఉత్తర, దక్షిణాది రాష్ట్రాలను కలిపేందుకు కారిడార్ల నిర్మాణం చేపడుతున్నాం..
- వచ్చే జనవరి నాటికి బెంగళూరు-చెన్నై ఎక్స్‌ప్రెస్ వే పూర్తి చేస్తాం..
- ఈ ఎక్స్‌ప్రెస్ వేతో ఏపీతో పాటు తమిళనాడు, కర్ణాటకకూ లాభం చేకూరుతుంది
- అమరావతిలో 192 కి.మీ. రింగ్‌రోడ్ వస్తోందని వెల్లడి
- బెంగళూరు-విజయవాడ కారిడార్‌తో 110 కిలోమీటర్ల దూరం తగ్గింది
- రాయ్‌పూర్-విశాఖ కారిడార్ ప్రాజెక్టు 96 శాతం పూర్తయింది
- ఈ కారిడార్‌తో ఏపీ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు మేలు జరుగుతుంది
- విశాఖ-మచిలీపట్నం కారిడార్ కూడా ఏపీ అభివృద్ధికి కీలకంగా మారుతుంది
- భవిష్యత్తులో ఏపీ అభివృద్ధిలో పోర్టులే కీలక పాత్ర పోషిస్తాయి
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

2 లో





దేశాభివృద్ధికి పోర్టులు చాలా ముఖ్యమని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. పొడవైన సముద్రతీరం, పోర్టులు ఉండడం ఏపీకి చాలా ఉపయోగంగా ఉందన్నారు. ఏపీలో పోర్టులను మరింత అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. విశాఖపట్నంలో రెండో రోజు జరిగిన సీఐఐ సదస్సులో ఆయన మాట్లాడారు. హైవేలు, గ్రీన్‌ఫీల్డ్ కారిడార్లు ఏపీ అభివృద్ధిలో ఎంతో ఉపయోగంగా మారాయన్నారు. ఉత్తర, దక్షిణాది రాష్ట్రాలను కలిపేందుకు కారిడార్ల నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు. వచ్చే జనవరి నాటికి బెంగళూరు-చెన్నై ఎక్స్‌ప్రెస్ వే పూర్తి

ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త...

ఎదగాలి..!!

యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు పారిశ్రామిక రంగంలో ప్రోత్సాహం కల్పిస్తున్నాం

భవిష్యత్‌లో 50 శాతం మంది పారిశ్రామికవేత్తలు మహిళలే ఉండేలా ప్రోత్సహించాలి

సీఐఐ సదస్సు ద్వారా వివిధ దేశాల నుంచి సుమారు 450 మంది ప్రతినిధులు హాజరయ్యారు

- మొత్తం 194 ఒప్పందాలు.. రూ.9.98 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి
- గత రెండున్నరేళ్లలో రాష్ట్రానికి రూ.32 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి..
- విశాఖ స్టీల్‌ప్లాంట్ పునరుద్ధరణకు అవసరమైన చర్యలు చేపట్టాం..
- రాష్ట్రాన్ని అగ్రస్థానానికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నాం..
- విశాఖపట్నం స్వచ్ఛమైన నగరంగా మంచి గుర్తింపు తెచ్చుకుంది
- పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

2 లో



విశాఖపట్నం : రాష్ట్రంలోని ప్రతి కుటుంబం నుంచి కనీసం ఒక పారిశ్రామికవేత్త ఎదగాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. విశాఖపట్నంలో జరిగిన సీఐఐ ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు అనుకూలమైన రాష్ట్రంగా తీర్చిదిద్దడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు పారిశ్రామిక రంగంలో ప్రోత్సాహం కల్పిస్తున్నామని తెలిపారు. భవిష్యత్‌లో 50 శాతం మంది పారిశ్రామికవేత్తలు మహిళలే ఉండేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. సీఐఐ సదస్సు ద్వారా వివిధ దేశాల నుంచి సుమారు 450 మంది ప్రతినిధులు హాజరయ్యారని, మొత్తం 194



విశాఖ సీఐఐ సదస్సు విజయవంతమైందని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. విశాఖలో రెండు రోజుల పాటు నిర్వహించిన సీఐఐ అంతర్జాతీయ భాగస్వామ్య సదస్సు ముగింపు కార్యక్రమానికి అయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. విభజన గాయాలను అధిగమించి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో దూసుకుపోతోందని ఉపరాష్ట్రపతి అన్నారు. 2024 జూన్ నుంచి ఇప్పటివరకు రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడం అసాధారణ విజయమని ప్రశంసించారు. వచ్చే ఏడాది సదస్సుకు కూడా పారిశ్రామికవేత్తలను ఇప్పుడే సీఎం చంద్రబాబు ఆహ్వానించడం అయన ఆత్మవిశ్వాసానికి నిదర్శనమని అభిప్రాయపడ్డారు.

విభజన గాయాలతో ఇబ్బందులు పడినా అభివృద్ధిలో

దూసుకుపోతున్న ఏపీ..!!

- 2024 జూన్ నుంచి ఇప్పటి వరకూ రూ. 22 లక్షల కోట్ల పెట్టుబడిని ఏపీ ఆకర్షించటం చిన్న విషయం కాదు
- వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా స్వర్ణాంధ్ర సాధన వైపు ఏపీ నడుస్తోంది
- రెండు రోజులు జరిగిన పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలతో పాటు మేథోమథనం కూడా జరిగింది
- నౌకాశ్రయాలు, ఎయిర్‌పోర్టులు, ఎలక్ట్రానిక్స్, స్పేస్, డిఫెన్స్, టూరిజం రంగాల్లో ఏపీ పెట్టుబడుల్ని ఆకట్టుకుంటోంది
- ప్రతీ సంక్షోభ సమయం అంతే స్థాయిలో అవకాశాలను కూడా తీసుకువస్తుంది
- ప్రధాని మోదీ నేతృత్వంలో వికసిత్ భారత్ లక్ష్యాలను దేశం అందుకునేందుకు ముందుకు వెళ్తోంది
- గ్రోత్ ఇంజన్లుగా వేర్వేరు రంగాలు అభివృద్ధి పథంలో వెళ్తున్నాయి...
- సమీప భవిష్యత్తులో టెక్నాలజీ రంగమే ఓ డ్రైవింగ్ ఫోర్స్‌గా నిలుస్తుందనటంలో ఎటువంటి సందేహం లేదు..
- ఏఐ లాంటి ఆధునాతన టెక్నాలజీని పాలన, పౌరసేవల కోసం వినియోగించటం అభినందనీయం
- డిజిటల్ పబ్లిక్ ఇన్ ఫ్రా తయారు చేయటం ఓ కీలకమైన అంశంగా మారుతుంది : ఉప రాష్ట్రపతి

2

విభజన గాయాలతో ఇబ్బందులు పడినా అభివృద్ధిలో దూసుకుపోతున్న ఏపీ..!!

2024 జూన్ నుంచి ఇప్పటి వరకూ రూ. 22 లక్షల కోట్ల పెట్టుబడిని ఏపీ ఆకర్షించటం చిన్న విషయం కాదు

వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా స్వర్ణాంధ్ర సాధన వైపు ఏపీ నడుస్తోంది..రెండు రోజులు జరిగిన పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలతో పాటు మేథోమథనం కూడా ఈ సదస్సులో జరిగింది

నౌకాశ్రయాలు, ఎయిర్‌పోర్టులు, ఎలక్ట్రానిక్స్, స్పేస్, డిఫెన్స్, టూరిజం రంగాల్లో ఏపీ పెట్టుబడుల్ని ఆకట్టుకుంటోంది

ప్రతీ సంక్షోభ సమయం అంతే స్థాయిలో అవకాశాలను కూడా తీసుకువస్తుంది...ప్రధాని మోదీ నేతృత్వంలో వికసిత్ భారత్ లక్ష్యాలను దేశం అందుకునేందుకు ముందుకు వెళ్తోంది

గ్రోత్ ఇంజన్లుగా వేర్వేరు రంగాలు అభివృద్ధి పథంలో వెళ్తున్నాయి.....సమీప భవిష్యత్తులో టెక్నాలజీ రంగమే ఓ డ్రైవింగ్ ఫోర్సుగా నిలుస్తుందనటంలో ఎటువంటి సందేహం లేదు..

ఏఐ లాంటి ఆధునాతన టెక్నాలజీని పాలన, పారసేవల కోసం వినియోగించటం అభినందనీయం.... డిజిటల్ పబ్లిక్ ఇన్ ఫ్రా తయారు చేయటం ఓ కీలకమైన అంశంగా మారుతుంది : ఉప రాష్ట్రపతి

విశాఖపట్నం : విభజన గాయాలతో ఇబ్బందులు పడినా ఇప్పుడు అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దూసుకుపోతోందని భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ తెలిపారు. 2024 జూన్ నుంచి ఇప్పటి వరకూ రూ. 22 లక్షల కోట్ల పెట్టుబడిని ఏపీ ఆకర్షించటం చిన్న విషయం కాదని అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా స్వర్ణాంధ్ర సాధన వైపు ఏపీ నడుస్తోందని చెప్పారు. విశాఖపట్నం వేదికగా జరుగుతున్న 31వ వార్షిక సీఐఐ భాగస్వామ్య సదస్సు ముగింపు కార్యక్రమానికి ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తోపాటు ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీ రాధాకృష్ణన్ మాట్లాడుతూ.. రెండు రోజులు జరిగిన పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలతో పాటు మేథోమథనం కూడా ఈ సదస్సులో జరిగిందని అన్నారు. వచ్చే ఏడాది నిర్వహించే సదస్సుకు కూడా పారిశ్రామిక వేత్తలను ఇప్పుడే సీఎం చంద్రబాబు ఆహ్వానించటం ఆయన ఆత్మవిశ్వాసానికి ప్రతీక అని అభివర్ణించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకూ వేర్వేరు ప్రాంతాలు అభివృద్ధికి నోచుకుంటున్నాయని సీపీ రాధాకృష్ణన్ వివరించారు. నౌకాశ్రయాలు, ఎయిర్‌పోర్టులు, ఎలక్ట్రానిక్స్, స్పేస్, డిఫెన్స్, టూరిజం తదితర రంగాల్లో ఏపీ పెట్టుబడుల్ని ఆకట్టుకుంటోందని తెలిపారు. ప్రతీ సంక్షోభ సమయం అంతే స్థాయిలో అవకాశాలను కూడా తీసుకువస్తుందని చెప్పారు. ఈ సమయంలో భారత్‌తో పాటు ఆంధ్రప్రదేశ్ కూడా అవకాశాలను అందిపుచ్చుకుంటోందని అన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలో వికసిత్ భారత్ లక్ష్యాలను దేశం అందుకునేందుకు ముందుకు వెళ్తోందని భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ స్పష్టం చేశారు. గ్రోత్ ఇంజన్లుగా వేర్వేరు రంగాలు అభివృద్ధి పథంలో వెళ్తున్నాయని తెలిపారు. సమీప భవిష్యత్తులో టెక్నాలజీ రంగమే ఓ డ్రైవింగ్ ఫోర్సుగా నిలుస్తుందనటంలో ఎటువంటి సందేహం లేదని అన్నారు. ఏఐ లాంటి ఆధునాతన టెక్నాలజీని పాలన, పౌరసేవల కోసం వినియోగించటం అభినందనీయమని పేర్కొన్నారు. డిజిటల్ పబ్లిక్ ఇన్ ఫ్రా తయారు చేయటం ఓ కీలకమైన



అంశంగా మారుతుందని సీపీ రాధాకృష్ణన్ చెప్పారు. మన తయారీ రంగంతో పాటు దేశీయ పరిశ్రమలు అంతర్జాతీయ పోటీని తట్టుకునేలా సిద్ధం కావాలని ఆకాంక్షించారు. దేశం ఓ బలమైన ఆర్థిక శక్తిగా ఎదగడానికి అవసరమైన రంగాలపై మనమంతా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఈ సమయంలోనే ఎంఎస్ఎంఈలతో పాటు పరిశ్రమలు, పెట్టుబడులకు ప్రోత్సాహం కల్పించాలని పేర్కొన్నారు. మానవ వనరుల నైపుణ్యాలను పెంచుకుని భారతీయ మేధోసంపత్తిని ప్రపంచానికి చాటాలని పేర్కొన్నారు. ప్రభుత్వం, పరిశ్రమలు, విద్య రంగం, ఆవిష్కర్తలు ఒక్క తాటిపై వచ్చి భారత్ ట్రాన్సఫర్మేషన్ కోసం పనిచేయాలని సంస్థలకు భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ సూచించారు. కోవిడ్ సమయంలో ఆవిష్కరించి, ఉచితంగా అందజేసిన వాక్సీన్ 100 దేశాలకు ప్రాణం పోసిందని గుర్తు చేశారు. తద్వారా భారత్ తన సత్తా చాటిందని సోదాహరణగా వివరించారు. సీఐఐ భాగస్వామ్య సదస్సులో పాల్గొన్న విదేశీ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, అతిథులందరికీ ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. ఒప్పందాల నుంచి అభివృద్ధి లక్ష్యాల వైపు అంతా ముందుకు వెళ్లాల్సి ఉందని అన్నారు. వర్క్ టుగెదర్ గ్రో టుగెదర్ షేర్ ప్రాస్పెరిటీ అనే విధానంలో పని చేద్దామని ఈ వేదిక నుంచి భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పిలుపునిచ్చారు.

సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో ఏపీ: గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో సీఐఐ భాగస్వామ్య సదస్సు విజయవంతమైందని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ అన్నారు. 9వ సారి విశాఖపట్నంలో సీఐఐ భాగస్వామ్య సదస్సు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. విశాఖలో రెండు రోజుల పాటు జరిగిన ఈ భాగస్వామ్య సదస్సులో ఆసియా నుంచి ఆఫ్రికా వరకూ వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొన్నారని వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై పారిశ్రామిక వేత్తలు పూర్తి విశ్వాసం ఉంచారని తెలిపారు. గడచిన రెండున్నరేళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు వచ్చాయని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ గుర్తు చేశారు. ఈ పెట్టుబడుల ద్వారా యువతకు విస్తృతంగా ఉపాధి అవకాశాలు వస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోందని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు, విశాఖ స్టీల్, తూర్పు కోస్తా రైల్వే జోన్ వంటి ప్రాజెక్టులు.. కేంద్ర సహకారంతో సాకారం అయ్యాయని తెలిపారు. సీఐఐ భాగస్వామ్య సదస్సుకు వచ్చిన దేశవిదేశీ ప్రతినిధులు, ప్రభుత్వ ప్రతినిధులతోపాటు పారిశ్రామిక వేత్తలకు ఈ సందర్భంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అభినందనలు చెప్పారు.

ప్రతి కుటుంబం నుంచి... ఒక పారిశ్రామికవేత్త ఎదగాలి..!!

(మొదటిపేజీ తరువాయి) ఒప్పందాలు కుదిరి రూ.9.98 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని వెల్లడించారు. గత రెండున్నరేళ్లలో రాష్ట్రానికి రూ.32 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు. పెట్టుబడిదారులను ఆకర్షించడం మాత్రమే కాకుండా, వారు చేపట్టిన ప్రాజెక్టులు వేగంగా పూర్తయ్యేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. తలసరి ఆదాయంలో ప్రస్తుతం 13వ స్థానంలో ఉన్న రాష్ట్రాన్ని అగ్రస్థానానికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. విశాఖపట్నం స్వచ్ఛమైన నగరంగా మంచి గుర్తింపు తెచ్చుకుందని, ఇటీవల స్వచ్ఛ్ షహర్ విభాగంలో అవార్డు రావడం నగర పారిశుధ్య నిర్వహణకు నిదర్శనమని చంద్రబాబు పేర్కొన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ పునరుద్ధరణకు అవసరమైన చర్యలు చేపట్టామని, సౌరవిద్యుత్ ఉత్పత్తి, వినియోగంలో ఇతర రాష్ట్రాల కంటే ఏపీ ముందంజలో ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి జలవనరుల వినియోగం అత్యంత కీలకమని పేర్కొంటూ గోదావరి-కావేరి నదుల అనుసంధానం తన ప్రధాన లక్ష్యమని వెల్లడించారు. నదుల అనుసంధానం పూర్తయితే రాష్ట్రాల మధ్య నీటి వివాదాలకు పరిష్కారం లభించడంతో పాటు సాగు, తాగునీటి అవసరాలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి త్వరలోనే శుభవార్త వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

పోర్టులు చాలా కీలకం..!!

(మొదటిపేజీ తరువాయి) చేస్తామని, ఈ ఎక్స్‌ప్రెస్ వేతో ఏపీతో పాటు తమిళనాడు, కర్ణాటకకూ లాభం చేకూరుతుందని చెప్పారు. ఖరగ్‌పూర్-అమరావతి కారిడార్ వస్తే.. విశాఖ, గంగవరం, కాకినాడ, మచిలీపట్నం పోర్టులకు ఎంతో మేలు జరుగుతుందని మంత్రి అన్నారు. అమరావతిలో 192 కి.మీ. రింగ్‌రోడ్ వస్తోందని వెల్లడించారు. బెంగళూరు-విజయవాడ కారిడార్‌తో 110 కిలోమీటర్ల దూరం తగ్గిందన్నారు. అలాగే రాయ్‌పూర్-విశాఖ కారిడార్ ప్రాజెక్టు 96 శాతం పూర్తయిందని తెలిపారు. ఈ కారిడార్‌తో ఏపీ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు మేలు జరుగుతుందన్నారు. విశాఖ-మచిలీపట్నం కారిడార్ కూడా ఏపీ అభివృద్ధికి కీలకంగా మారుతుందన్నారు. భవిష్యత్తులో ఏపీ అభివృద్ధిలో పోర్టులే కీలక పాత్ర పోషిస్తాయని మంత్రి చెప్పారు.

ఏపీ వైపు దూసుకొస్తున్న మరో తుఫాన్..

ఈ జిల్లాల్లో భారీ వర్షాలు..

ఇప్పటికే ఏపీని రెండు వరుస తుఫాన్‌ను ముంచెత్తాయి. వాటి దెబ్బ నుంచి ఇంకా కోలుకోక ముందే మరో తుఫాన్ ఆంధ్రప్రజలను భయపెడుతోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన



అల్పపీడనం క్రమంగా బలపడుతూ ఈ నెల 16నాటికి తుఫాన్‌గా మారే ఛాన్స్ ఉందని దీని ప్రభావంతో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. కాబట్టి ఏ జిల్లాల్లో వర్షాలు ఎలా ఉండబోతున్నాయో చూద్దాం.

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు వాతావరణ శాఖ మరోసారి కీలక హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రానికి మరో తుఫాన్ ముప్పు పొంచి ఉన్నట్టు పేర్కొంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం క్రమంగా బలపడుతోందని..ఇది ఈ నెల 15 నాటికి వాయుగుండంగా.. 16న తుఫాన్‌గా బలపడే ఛాన్స్ ఉందని అంచనా వేసింది. ఒక వేళ ఈ అల్పపీడనం తుఫాన్‌గా బలపడితే.. దానికి అక్వాన్‌గా నామకరణం చేయనున్నట్టు తెలిపారు. ఇది తుఫాన్ మారిన తర్వాత ఈ నెల 19వ తేదీ సాయంత్రం తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ అధికారులు చెబుతున్నారు. వీటి ప్రభావంతో రాష్ట్రంలోని ఉత్తరాంధ్ర, కొస్తాంధ్ర రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో రాబోయే మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని.. మరకొన్ని ప్రాంతాల్లో పొడి వాతావరణ ఏర్పడే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇక ఈ నెల 18, 19 తేదీల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఒకటి లేదా రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. కొన్ని ప్రాంతాల్లో గంటకు 40-50 కి.మీ. వేగంతో, అప్పుడప్పుడు 60 కి.మీ. వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉందని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. ఇక ఈ అల్పపీడం ప్రభావంతో తెలంగాణాలో వాతావరణం ఎలా ఉండబోతుందో కూడా వాతావరణ శాఖ అంచనా వేసింది. హైదరాబాద్ వాతావరణ కేంద్ర ప్రకారం.. రాగల మూడు రోజులలో రాష్ట్రంలో పొడి వాతావరణం నెలకొనే అవకాశం ఉంది. అలాగే కొన్ని ప్రాంతాల్లో రాబోయే రెండ్రోజులు కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం నుండి రెండు నుండి మూడు డిగ్రీలు తక్కువగా కొనసాగే అవకాశం ఉందని వాతవారణ వాఖ అంచనా వేసింది.

బెంగళూరులో రూ.15 వేల కోట్ల అభివృద్ధి పనులకు

ప్రధాని మోదీ శ్రీకారం.. కర్ణాటకకు కీలక ప్రాజెక్టులు!

బెంగళూరులో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ భారీ ఊతమిచ్చారు. రూ.15 వేల కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. నమ్మ మెట్రో 100 కిలోమీటర్ల నెట్‌వర్క్, కర్ణాటకకు కొత్త వందే భారత్ రైలు వంటి అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు.

బెంగళూరు: కర్ణాటక రాజధాని బెంగళూరులో అభివృద్ధికి మరింత ఊతమిచ్చేలా ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం రూ.15 వేల కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా



నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. దేశ అభివృద్ధిలో మౌలిక సదుపాయాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. తాజాగా ప్రారంభించిన ప్రాజెక్టులు కర్ణాటకతో పాటు దేశ అభివృద్ధి ప్రయాణాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. బెంగళూరు, కర్ణాటక అభివృద్ధి ప్రస్థానంలో ఈ రోజు సరికొత్త అధ్యాయమని ప్రధాని మోదీ అన్నారు. రూ.15 వేల కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులు రాష్ట్రంలో అభివృద్ధికి కొత్త వేగాన్ని అందిస్తాయని తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా కర్ణాటకలో మౌలిక సదుపాయాలు, రవాణా అనుసంధానం మరింత బలోపేతం అవుతాయని చెప్పారు.

కర్ణాటక అభివృద్ధికి కొత్త ఊపు... ప్రారంభించిన ప్రాజెక్టులు అభివృద్ధి చెందిన కర్ణాటక నిర్మాణానికి దోహదపడటమే కాకుండా.. తద్వారా వికసిత భారత్ లక్ష్యాన్ని చేరుకునే ప్రయాణానికి కూడా ఊతమిస్తాయని మోదీ పేర్కొన్నారు. బెంగళూరు టెక్ సిటీగా ప్రపంచవ్యాప్తంగా సంపాదించుకున్న గుర్తింపును ఈ అభివృద్ధి పనులు మరింత బలోపేతం చేస్తాయని వెల్లడించారు. ఏ దేశ అభివృద్ధి ప్రయాణంలోనైనా మౌలిక సదుపాయాలు ఎంతో ముఖ్యమని ప్రధాని అన్నారు. మెరుగైన రవాణా అనుసంధానం ఆర్థిక వృద్ధిని పెంచడంతో పాటు పరిశ్రమలు, ఉపాధి అవకాశాలకు కొత్త మార్గాలను తెరుస్తుందని వివరించారు. అభివృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు చేరినప్పుడే పేదరికంపై పోరాటం మరింత బలపడుతుందని చెప్పారు. గత కొన్నేళ్లలో దేశంలో దాదాపు 50 కోట్ల మంది ప్రజలు తీవ్ర పేదరికం నుంచి బయటపడ్డారని ప్రధాని మోదీ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

నమ్మ మెట్రో విజయంపై ప్రధాని ప్రశంసలు... ఢిల్లీ-ఎన్‌సీఆర్, ముంబై మెట్రోపాలిటన్ ప్రాంతాల తర్వాత బెంగళూరు కూడా 100 కిలోమీటర్ల మెట్రో నెట్‌వర్క్‌ను చేరుకోవడం విశేషమని ప్రధాని మోదీ అన్నారు. నమ్మ మెట్రో సాధించిన ఈ విజయం కేవలం ఒక ప్రాజెక్టుకు మాత్రమే పరిమితం కాదని, ప్రజల జీవన సౌలభ్యం, ప్రయాణ సౌకర్యాలను మెరుగుపరచాలనే దేశ నూతన ఆలోచనా విధానానికి నిదర్శనమని అభివర్ణించారు.

కర్ణాటకకు మరో వందే భారత్ రైలు... ఇటీవలే కర్ణాటకకు రాష్ట్రంలో తొలి వందే భారత్ స్లీపర్ రైలు అందుబాటులోకి వచ్చిందని ప్రధాని గుర్తుచేశారు. తాజాగా కర్ణాటకను గోవాతో అనుసంధానించే మరో వందే భారత్ రైలును కూడా రాష్ట్రానికి అందించినట్లు తెలిపారు. ఈ రైలు ద్వారా కర్ణాటకతో పాటు మంగళూరు, తీర ప్రాంత మార్గంలోని ప్రయాణికులకు సెమీ హైస్పీడ్ రైలు ప్రయాణంలో సరికొత్త అనుభూతి కలుగుతుందని మోదీ పేర్కొన్నారు. మెరుగైన రవాణా సదుపాయాలు రాష్ట్ర ఆర్థిక, పారిశ్రామిక అభివృద్ధికి మరింత దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

సంపాదకీయం

నేల నుంచే నింగిలోని అద్భుతాల వీక్షణ..

మైసూరు Cosmos ప్లానిటోరియం ప్రత్యేకతలు ఇవే...

మైసూరులో నూతనంగా ఏర్పాటు చేసిన కాస్మోస్ ప్లానిటోరియంను శుక్రవారం ప్రధాని మోదీ ప్రారంభించారు. విద్యార్థులు, ప్రజల్లో ఖగోళ శాస్త్రంపై ఆసక్తిని పెంచి 15 మీటర్ల LED డోమ్, 42.7 మిలియన్ల పిక్సెల్స్‌తో 8k రిజల్యూషన్‌లో అంతరిక్ష అద్భుతాలను ప్రత్యక్షంగా వీక్షించేలా ఈ ప్లానిటోరియంను రూపొందించారు అధికారులు. అత్యాధునిక సాంకేతికతతో కూడిన ఈ ప్లానిటోరియం ఒక ప్రత్యేక అనుభూతిని ఇస్తుంది.

ఖగోళ శాస్త్రం, అంతరిక్ష విజ్ఞానంపై విద్యార్థులు, ప్రజల్లో ఆసక్తిని పెంచే లక్ష్యంతో కర్ణాటకలోని మైసూరులో నూతనంగా నిర్మించిన కాస్మోస్-మైసూరు ప్లానెటేరియంను శుక్రవారం ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. అత్యాధునిక సాంకేతికతతో నిర్మించిన ఈ ప్లానిటోరియంలో 15 మీటర్ల వ్యాసార్థ డోమ్, 42.7 మిలియన్ల పిక్సెల్స్‌తో విజువల్ టెక్నాలజీని వాడారు. ఈ ప్లానిటోరియంలో 8k కంటే ఎక్కువ రిజల్యూషన్‌తో అంతరిక్షంలోని అద్భుతాలను ప్రత్యక్షంగా చూస్తున్న అనుభూతిని పొందవచ్చు.

ఈ ప్లానిటోరియంలోని ప్రధానం చెప్పుకోవాల్సిన ఇందులో ఏర్పాటు చేసిన 15 మీటర్ల వంపు కలిగిన వ్యాసార్థ డోమ్. స్కై థియేటర్‌లో ఏర్పాటు చేసిన ఈ డోమ్‌లో ఒకేసారి సుమారు 160 మంది కూర్చుని అంతరిక్ష ప్రదర్శనలను చూడవచ్చు. సాధారణ ప్లానిటోరియంలలో చిత్రాలను ప్రదర్శన కోసం ప్రొజెక్టర్లను ఉపయోగిస్తారు. కానీ మైసూరు ప్లానిటోరియంలో డోమ్‌నే ఒక భారీ డిస్‌ప్లేగా రూపొందించారు. ఇందులో 6,148 వ్యాసార్థ ప్యానెల్స్, సుమారు 42.7 మిలియన్ల పిక్సెల్స్ ఉన్నాయి. దీంతో గ్రహాలు, నక్షత్రాలు, గెలాక్సీలు, అంతరిక్ష సంఘటనలను అత్యంత స్పష్టంగా కనిపిస్తాయి.

ప్రత్యేక సినిమాలు, ఎగ్జిబిషన్లు... ఈ ప్లానిటోరియంలో 'అవర్ హోమ్, అవర్ కాస్మోస్' పేరుతో 12 నిమిషాల ప్రత్యేక చిత్రాన్ని ప్రారంభోత్సవం సందర్భంగా ప్రదర్శించనున్నారు. ఇందులో మైసూరు సాంస్కృతిక వారసత్వం, విజ్ఞానశాస్త్రం, ఖగోళ శాస్త్రం మధ్య ఉన్న సంబంధాన్ని వివరించనున్నారు. అలాగే 'జశీంఎశీం ూఎఎంంవఎ' కార్యక్రమం ద్వారా విశ్వం గురించి మానవుల అవగాహన ఎలా అభివృద్ధి చెందిందో చూపించనున్నారు. ఎశీఎఱస్రవతీ పేరుతో చారిత్రాత్మక అంతరిక్ష యాత్రల ఆధారంగా మరో కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ కాంప్లెక్స్‌లో రెండు ఇంటరాక్టివ్ ఎగ్జిబిషన్ హాళ్లు, 150 మందికి పైగా కూర్చునే సౌకర్యం ఉన్న లెక్చర్ హాల్, శిక్షణ కేంద్రం, రికార్డింగ్ స్టూడియో కూడా ఉన్నాయి. అంతేకాకుండా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ (ఱఱూూ) పరిశోలనా కేంద్రాలకు సంబంధించిన వస్తువులు, భౌగోళిక, జీవశాస్త్ర నమూనాలతో కూడిన మ్యూజియాన్ని కూడా ఏర్పాటు చేశారు. బయట జంతర్ మంతర్ స్ఫూర్తితో రూపొందించిన ఖగోళ నమూనాలు, ఇస్రో ప్రదర్శనలు, ఓపెన్ ఎయిర్ యాంఫీథియేటర్ సందర్శకులను ఆకట్టుకోనున్నాయి.

విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమాలు... విద్యార్థుల్లో సైన్స్, ఖగోళ శాస్త్రంపై ఆసక్తిని పెంచేందుకు ఈ కేంద్రం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనుంది. ఇందులో భాగంగా టెలిస్కోప్ ద్వారా ఆకాశ పరిశీలన, ఖగోళ విజ్ఞాన కార్యక్రమాలు, ఉపాధ్యాయులకు శిక్షణా శిబిరాలు, సైన్స్ అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు విజ్ఞానశాస్త్రాన్ని మరింత చేరువ చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నారు. ఈ ప్లానిటోరియం ద్వారా మైసూరు సైన్స్ విద్యకు కేంద్రంగా మరింత గుర్తింపు పొందడంతో పాటు ఖగోళ శాస్త్రంపై ఆసక్తి ఉన్న విద్యార్థులు, పరిశోధకులు, పర్యాటకులను ఆకర్షించనుంది.

ఈ ప్రాజెక్టు నిర్మాణంలో ఎవరి భాగస్వామ్యం ఉంది?... ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ (IIA), మైసూరు విశ్వవిద్యాలయం సంయుక్తంగా ఈ ప్లానిటోరియంను అభివృద్ధి చేశాయి. కేంద్ర ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం, అణుశక్తి విభాగం, ప్రధాన శాస్త్రీయ సలహాదారు కార్యాలయం ఈ ప్రాజెక్టుకు సహకారం అందించాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2022లో ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడంతో పాటు.. తన ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి రూ.5 కోట్లను ఈ ప్రాజెక్టుకు మంజూరు చేశారు. అత్యాధునిక సాంకేతికతతో రూపొందించిన ఈ ప్లానిటోరియం ద్వారా అంతరిక్ష విజ్ఞానాన్ని పుస్తకాలకే పరిమితం చేయకుండా ప్రత్యక్ష అనుభూతి ద్వారా నేర్చుకునే అవకాశం విద్యార్థులకు లభించనుంది.

తిరుమల శ్రీవారి అన్నప్రసాదం ట్రస్టుకు హైదరాబాద్ భక్తుడి భారీ విరాళం..

హైదరాబాద్‌కు చెందిన శ్రీ కొడాలి శ్రీకాంత్ అనే భక్తుడు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు శుక్రవారం రూ.10 కోట్ల విరాళంగా అందించారు. ఈ మేరకు దాత శ్రీవారి ఆలయంలోని రంగ నాయకులు మండపంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళానికి సంబంధించిన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా దాతను అదనపు ఈవో అభినందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సీవీఎస్వో మురళీకృష్ణ పాల్గొన్నారు.



తిరుమలలో టీటీడీ అదనపు ఈవో తనిఖీలు... టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి తిరుమలకు అలిపిరి నుంచి కాలినడకన వచ్చే మార్గంలోని మాధవ నిలయం(పీఏసి-2) నుంచి జీఎన్సీ టోల్ గేట్ వరకు ఉన్న నడక మార్గాన్ని గురువారం పరిశీలించారు. ఈ మార్గంలో భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా దర్శనం, ఉచిత వసతుల సమాచారాన్ని పొందుపరచాలని అధికారులకు సూచించారు. ఈ మార్గంలో చేపట్టాల్సిన ఇతర అభివృద్ధి పనుల గురించి చర్చించారు. ఇక్కడి దుకాణాలను తనిఖీ చేసి తాగునీరు, తినుబండారాలను నిర్దేశిత ధరలకు విక్రయించాలని, ఆక్రమణలు ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో ఎస్.ఇ.-2 వేణుగోపాల్, డిప్యూటీ ఈవోలు వేంకటేశ్వర్లు, సోమన్నారాయణ, డిఈ చంద్ర శేఖర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు వైభవంగా ఏర్పాట్లు... తిరుచానూరులో కొలువై ఉన్న శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక కార్తీక బ్రహ్మోత్సవాలను డిసెంబరు 6 నుంచి 14వ తేదీ వరకు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను వేగవంతం చేయాలని టీటీడీ జేఈఓ డా. ఎ. శరత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో సంబంధిత విభాగాల అధికారులతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జేఈఓ మాట్లాడుతూ, అమ్మవారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

రథోత్సవ ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలి... అమ్మవారి ఆభరణాలు, వాహనాలు, బంగారు రథం శుభ్రపరిచే పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. రథోత్సవానికి సంబంధించి రథం చెక్క పనులు, పెయింటింగ్, చక్రాల ఫిట్‌నెస్ తదితర పనులన్నింటినీ నవంబరు 20వ తేదీలోపు పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

డిసెంబరు 14న పంచమి తీర్థం - పడి ఊరేగింపునకు ప్రత్యేక ఏర్పాట్లు... పంచమి తీర్థం సందర్భంగా తిరుమల నుంచి ప్రారంభమయ్యే పడి ఊరేగింపును అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళికతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జేఈఓ సూచించారు. ఈ ఊరేగింపులో సుమారు 60 కళాబృందాలు పాల్గొననున్న నేపథ్యంలో భక్తులకు విశేష ఆధ్యాత్మిక, సాంస్కృతిక అనుభూతిని కలిగించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. పడి ఊరేగింపునకు సంబంధించి కోమలమ్మ సత్రం నుంచి ట్రయల్ రన్ నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలిపిరి నుంచి తిరుచానూరు అమ్మవారి ఆలయం వరకు రహదారుల మరమ్మతులను తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల సమన్వయంతో చేపట్టాలన్నారు. ఊరేగింపు మార్గంలో మామిడి తోరణాలు, అరటి చెట్లు, పందిళ్లు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భక్తులకు ఎప్పటికప్పుడు అవసరమైన సమాచారం అందించేందు

బాలల చిరునవ్వుల్లోనే...

దేశ భవిష్యత్తు!

అంగన్‌వాడీ చిన్నారులకు విద్యా సామగ్రి పంపిణీ చేసిన అల్-కౌసర్ సంస్థ అధ్యక్షుడు సయ్యద్ అహమ్మద్ హుస్సేన్

పెనుకొండ నవంబరు13,అమరావతి వెలుగు : నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు అని, ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, మంచి సంస్కారం అందించాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి



ఒక్కరిపై ఉందని అల్-కౌసర్ సామాజిక సేవా సంస్థ అధ్యక్షుడు సయ్యద్ అహమ్మద్ హుస్సేన్ అన్నారు.నవంబర్ 14 బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని పెనుకొండ పట్టణంలోని దర్గాపేట అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు స్లేట్లు, స్లేట్ పెన్సిళ్లను ఆయన పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. పిల్లలకు ప్రేమ, ఆప్యాయతలతో పాటు నాణ్యమైన విద్యను అందించినప్పుడే వారు భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని పేర్కొన్నారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించి ప్రతి చిన్నారికి విద్య అందేలా కృషి చేయాలని కోరారు.పిల్లల చిరునవ్వుల్లోనే దేశ భవిష్యత్తు దాగి ఉందని, వారి కలలకు రెక్కలు తొడిగి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అల్-కౌసర్ సామాజిక సేవా సంస్థ తరఫున బాలలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించాలి

సీతారామపురం, నవంబరు 13, అమరావతి వెలుగు : పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని పంచాయతీ ఎన్నికల ప్రత్యేక అధికారి, ట్రైనీ కలెక్టర్ పవన్ తేజ అధికారులను ఆదేశించారు.శుక్రవారం తొలుత సీతారామపురం ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి ఎన్నికల ఏర్పాట్లపై ఎంపీడీవో చిన్న చెన్నారావు ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం మండలంలోని దేవమ్మచెరువు, వేంపల్లితోక, పోకలవారిపల్లి ఎస్సీ కాలనీల్లో ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ముఖ్యంగా ప్రభుత్వ భవనాలు అందుబాటులో లేక ప్రైవేట్ భవనాల్లో ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రాలను ప్రత్యేకంగా తనిఖీ చేశారు. పోలింగ్‌కు అనుకూలంగా ఉన్నాయా, అవసరమైన వసతులు ఉన్నాయా అని క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో చిన్న చెన్నారావు, పంచాయతీ కార్యదర్శి మనోజ్ , తదితరులు పాల్గొన్నారు.





ఐసర్‌లో నిరంతర విద్యుత్ సరఫరాకు

పటిష్ట ఏర్పాట్లు

రూ.4 కోట్లతో ప్రత్యేక విద్యుత్ పనులు..

వేగవంతం చేయాలని సీఎండీ శివశంకర్ లోతేటి ఆదేశం

తిరుపతి , అమరావతి వెలుగు విలేకరి : తిరుపతిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐసర్)లో డిసెంబర్ 4 నుంచి నిర్వహించనున్న డీ ఎన్ జీ పీ /ఐజీ ఎన్ పీ కాన్ఫరెన్స్-2026కు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ లోతేటి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐసర్‌లో విద్యుత్ సరఫరా ఏర్పాట్లను ఆయన పరిశీలించి, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. సుమారు రూ.4 కోట్ల వ్యయంతో 1,866 కిలోవాట్ల సామర్థ్యంతో 10 ప్రాంతాల్లో 27 ట్రాన్స్‌ఫార్మర్లు, 47 జనరేటర్లు, 70 విద్యుత్ స్తంభాలు, 3.5 కిలోమీటర్ల విద్యుత్ లైన్ల ఏర్పాటు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.సమావేశ మందిరాలు, వసతి సముదాయాలు, భోజనశాల, కార్యాలయాలు, యోగా కేంద్రం తదితర ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.



ప్రత్యేక పర్యవేక్షణకు నోడల్ అధికారులు... ప్రతి ప్రాంగణానికి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్థాయిలో నోడల్ అధికారులను నియమించడంతో పాటు, మొత్తం 7 మంది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, 12 మంది డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, 15 మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రెండు షిఫ్టుల్లో విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని, కాన్ఫరెన్స్ పూర్తయ్యే వరకు అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సీఎండీ సూచించారు. విద్యుత్ సరఫరా విషయంలో నిర్లక్ష్యానికి తావివ్వకుండా ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని స్పష్టం చేశారు.

ఘనంగా ప్రారంభమైన శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ...

అంతర్ కళాశాల క్రీడా పోటీలు

క్రీడాకారుల్లో ఉత్సాహం.. మైదానాల్లో హోరాహోరీ పోరు.. తొలి రోజు విజేతలుగా పలు కళాశాలలు

గుంతకల్లు, నవంబరు 13, అమరావతి వెలుగు : స్థానిక ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) వేదికగా







శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం అంతర్ కళాశాల గ్రూప్-సి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వివిధ కళాశాలల నుంచి తరలివచ్చిన క్రీడాకారులతో కళాశాల ప్రాంగణం క్రీడా సందడితో ఉత్సాహభరితంగా మారింది. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ.లక్ష్మయ్య అధ్యక్షతన, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పీవీఎన్ జ్యోతి కుమార్ క్రీడా పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... క్రీడల్లో గెలుపోటములను సహజంగా స్వీకరించాలని, ఓటమికి కుంగిపోకుండా పట్టుదలతో ముందుకు సాగాలని క్రీడాకారులకు సూచించారు. కళాశాలల్లో అందుబాటులో ఉన్న క్రీడా సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని క్రీడారంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పోటీల నిర్వహణ బాధ్యతలను కళాశాలకు కేటాయించినందుకు ప్రిన్సిపాల్ డా. ఎ. లక్ష్మయ్య వైస్ ఛాన్సలర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తొలి రోజు ఖోఖో, చదరంగం, వాలీబాల్ పోటీలు ఉత్కంఠభరితంగా సాగాయి. ఖోఖోలో ఎస్‌కేపీ కళాశాలపై ఎస్కేయూ అనంతపురం జట్టు, ఆర్ట్స్ కళాశాలపై ఉరవకొండ జట్టు, ఎస్కేయూపై ఎస్ఎస్‌జీఎస్ గుంతకల్లు జట్టు విజయం సాధించాయి. ఫైనల్ పోరులో ఉరవకొండ, ఎస్ఎస్‌జీఎస్ గుంతకల్లు జట్టు తలపడనున్నాయి.చదరంగం పోటీల్లో అనంతపురం ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రథమ స్థానం, ఎస్కేయూ అనంతపురం ద్వితీయ స్థానం సాధించాయి.వాలీబాల్ పోటీల్లో ఎస్కేయూ, మంగళకర, ఉరవకొండ, బుక్కపట్నం, ఎస్-ఎస్‌బీఎన్, ఆర్ట్స్ కళాశాల జట్లు తమ ప్రత్యర్థులపై విజయం సాధించాయి. ఎస్‌కేపీపై ఎస్కేయూ, ధర్మవరంపై మంగళకర, యాడికిపై ఉరవకొండ, సప్తగిరిపై బుక్కపట్నం, ఎస్ఎస్-సీఎస్‌పై బుక్కపట్నం, శ్రీ వాణి కళాశాలపై ఎస్ఎస్‌బీఎన్, ఎస్వీ కళాశాలపై ఎస్కేయూ, ఉరవకొండపై మంగళకర, ఎస్ఎస్‌బీఎన్‌పై ఆర్ట్స్ కళాశాల జట్లు గెలుపొందాయి.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రవిశంకర్ శర్మ, ఎస్కేయూ స్పోర్ట్స్ సెక్రటరీ డా. శ్రీనివాసన్, కళాశాల సూపరింటెండెంట్ వెంకటేశ్వర బాబు, ఎన్ఎస్‌జీఎస్ గుంతకల్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరులు, డీఎస్పీ శ్రీనివాసరావు, పలమనేరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. వెంకటేష్‌తో పాటు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.క్రీడా స్ఫూర్తి, ప్రతిభ, పట్టుదలకు వేదికగా నిలిచిన ఈ పోటీలతో విద్యార్థుల్లో నూతన ఉత్సాహం నెలకొంది.

ఆపదలో అండగా నిలిచి మానవత్వం చాటుకున్న

ఫౌండేషన్ సభ్యులు

అనాథగా మిగిలిన వృద్ధురాలికి గౌరవప్రదంగా అంత్యక్రియలు

యాడికి నవంబరు13,అమరావతి వెలుగు ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని నిరూపించారు యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు. మండల





కేంద్రంలోని కొండ కింద వీధికి చెందిన క్షీరసాగరం సక్కుబాయి (వృద్ధురాలు) గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు.ఆమె మరణవార్త తెలుసుకున్న ఫౌండేషన్ సభ్యులు మానవతా దృక్పథంతో ముందుకొచ్చి, దిక్కులేని పరిస్థితుల్లో ఉన్న వృద్ధురాలికి అండగా నిలిచారు. శాస్త్రోక్తంగా, గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. కష్టకాలంలో స్పందించి వృద్ధురాలికి చివరి వీడ్కోలు పలికిన ఫౌండేషన్ సభ్యుల సేవలను మండల ప్రజలు అభినందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు చందగాని ధ్రువ నారాయణ, కార్యదర్శి ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, సభ్యులు గాంధీజీ స్కూల్ రామమోహన్, సకారే శంకరప్ప, లక్ష్మీకాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగుల చవితి పూజలు

జగ్గయ్యపేట , అమరావతి వెలుగు : నాగుల చవితి సందర్భంగా శుక్రవారం ఉదయం నుండి మహిళలు పుట్టలో పాలు పోసి నాగదేవతకు మొక్కులు చెల్లించుకున్నారు.



పట్టణంలోని పలుచోట్ల ఉన్న పుట్టలలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పాలు పోశారు.తమ పిల్లా పాపలను క్షేమంగా చూడాలని వేడుకున్నారు.పట్టణంలోని ధనంబోడు సమీపంలో ఉన్న నాగదేవత ఆలయంలో నాగుల చవితి సందర్భంగా ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే వారం రోజులపాటు ఆలయంలో ప్రత్యేక ఉత్సవాలు జరుపనున్నారు.ఆలయం వద్ద ఉన్న పుట్టలో మహిళలు పాలు పోశారు.నాగుల చవితి సందర్భంగా మహిళల కోలాహలంతో పట్టణం నూతన శోభను సంతరించుకుంది.

వడ్డివారి వీధిలో డ్రైనేజీ సమస్యపై

జనసేన నాయకుల పర్యటన


గోరంట్ల నవంబరు13, అమరావతి వెలుగు : పట్టణంలోని రెండో వార్డు వడ్డివారి వీధిలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు జడ్పీటీసీ సునేత్ర అనిల్ కుమార్ యాదవ్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. వీధిలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతోమురుగునీరు రోడ్లపైకి, ఇళ్ల పరిసరాల్లోకి చేరుతోందని స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.స్థానికుల విజ్ఞప్తిపై స్పందించిన అనిల్ కుమార్ యాదవ్ వడ్డివారి వీధిని సందర్శించి, సమస్య తీవ్రతనుస్వయంగా పరిశీలించారు. కాలనీ వాసులతో మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులతో సమస్యపై చర్చించి, డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు సంతోష్, ఎంపీటీసీ ఈశ్వర్, మండల నాయకులు నాగేష్, తిరుపాల్, రమేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మలకపల్లి సర్పంచ్ బరిలో...

మద్దిపాటి ప్రకాశరావు

నిర్మల పురస్కార గ్రహీతకు కూటమి అభ్యర్థిగా అవకాశం.. గత అభివృద్ధే గెలుపుపై ధీమా

తాళ్లపూడి, నవంబరు13, అమరావతి వెలుగు : తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కూటమి తరఫున తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, 2007లో నిర్మల పురస్కారం అందుకున్న మద్దిపాటి ప్రకాశరావు పోటీ చేస్తున్నారు. గతంలో సర్పంచ్‌గా పనిచేసిన సమయంలో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందారు. ముఖ్యంగా రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషి గ్రామస్థులకు గుర్తుండిపోయింది. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవా దృక్పథంతో పనిచేసిన నాయకుడిగా గుర్తింపు పొందారు. అనుభవం, గతంలో చేసిన అభివృద్ధి పనులను పరిగణనలోకి తీసుకుని కూటమి ఆయనకు అభ్యర్థిగా అవకాశం కల్పించింది. మద్దిపాటి ప్రకాశరావు గెలుపుతో గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన మద్దతుదారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



ప్రజా సమస్యల పరిష్కారమే హెచ్ఆర్‌జీఎంఎస్ ప్రధాన లక్ష్యం

సైబర్ నేరాలు,మహిళలపై దాడులపై కఠిన పోరాటం - హెచ్ఆర్‌జీఎంఎస్ నేతల స్పష్టం

తాడిపత్రి, నవంబరు 13, అమరావతి వెలుగు : హ్యూమన్ రైట్స్ గ్లోబల్ మిషన్ సొసైటీ సంస్థ చైర్మన్ కాకర్ల సరస్వతి సూచనల మేరకు చేపట్టిన రాష్ట్రస్థాయి పర్యటనలో భాగంగా గుంటూరులో సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుత్తా భాస్కర నాయుడు, రాష్ట్ర మీడియా సెక్రటరీ భాజావలి, గుంటూరు జిల్లా అధ్యక్షుడు బత్తుల ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సంస్థ భవిష్యత్తు కార్యాచరణ,ప్రజా సమస్యల పరిష్కారం,సంస్థ విస్తరణ, ప్రజల్లో హక్కులపై అవగాహన కల్పించడం వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు.



ప్రజలు, రైతుల సమస్యలపై ఇక నిర్లక్ష్యం సహించేది లేదు: సామాన్య ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, బాధితులకు న్యాయం జరిగేలా సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం లభించేలా హెచ్ఆర్‌జీఎంఎస్ కృషి చేయాలని నాయకులు నిర్ణయించారు. ప్రజల హక్కులకు భంగం కలిగితే సంస్థ నిశ్శబ్దంగా ఉండబోదని, బాధితుల పక్షాన నిలబడి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

సైబర్ నేరగాళ్లకు హెచ్చరిక.. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు: పెరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, ఆడపిల్లలు మరియు మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా పోలీసు మరియు సంబంధిత అధికారుల దృష్టికి బాధితుల సమస్యలను తీసుకెళ్లాలని చర్చించారు. నేరస్తులకు చట్ట ప్రకారం శిక్ష పడేలా బాధితులకు అండగా నిలవాలని నిర్ణయించారు. హక్కుల ఉల్లంఘన ఎక్కడ జరిగినా ప్రశ్నించడం, బాధితులకు అండగా నిలవడం, అధికారుల ద్వారా సమస్యలకు పరిష్కారం సాధించడం హెచ్ఆర్‌జీఎం ఎస్ ప్రధాన లక్ష్యమని నాయకులు స్పష్టం చేశారు.ఈ సమావేశం ద్వారా భవిష్యత్తులో సంస్థ చేపట్టబోయే ప్రజాహిత కార్యక్రమాలకు కార్యాచరణ రూపొందించడంతో పాటు, ప్రజలకు న్యాయం అందించేందుకు ఐక్యంగా ముందుకు సాగాలని నాయకులు సంకల్పించారు.ప్రజలకు అండగా.. బాధితులకు భరోసాగా.. అన్యాయంపై అలుపెరుగని పోరాటమే హెచ్ఆర్‌జీఎంఎస్ లక్ష్యం.

బాలికల సాధికారతే సమాజ అభివృద్ధికి పునాది

: కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

పుట్టపర్తి, నవంబరు 13, అమరావతి వెలుగు :






బాలికలను విద్యావంతులుగా, ఆత్మవిశ్వాసం కలిగిన వారిగా తీర్చిదిద్దినప్పుడే సమాజం సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి లఘుచిత్రాల పోటీల విజేతలకు ఆయన బహుమతులు, నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. సెప్టెంబరు 29న కదిరిలోని ఎస్.టి.ఎస్.ఎన్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్లు-1, 2 సహకారంతో పోటీలు నిర్వహించారు. బాలికల హక్కులు, విద్య, ఆరోగ్యం, భద్రత, గౌరవం, సాధికారత, లింగ సమానత్వంపై విద్యార్థుల, ప్రజల్లో అవగాహన కల్పించడమే వీటి లక్ష్యం. కదిరి, హిందూపురం, మడకశిర, బుక్కపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థులు బాలికల విద్య, బాల్యవివాహాల నిర్మూలన, లింగ వివక్ష, భ్రూణహత్యలు, బాలికల రక్షణ, మానవ అక్రమ రవాణా తదితర అంశాలపై లఘుచిత్రాలను రూపొందించి ప్రదర్శించారు. న్యాయనిర్ణేతలు సృజనాత్మకత, సామాజిక సందేశం, సాంకేతిక నాణ్యత తదితర అంశాలను పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. కదిరి ఎస్.టి.ఎస్.ఎన్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎస్. బాషా రూపొందించిన 'సేవ్ ది గర్ల్ చైల్డ్' లఘుచిత్రానికి ప్రథమ బహుమతి కింద రూ.30 వేలు, హిందూపురం ఎన్.ఎస్.పి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్. గౌతమి రూపొందించిన 'బాలికల అక్రమ రవాణా' చిత్రానికి ద్వితీయ బహుమతిగా రూ.20 వేలు, మడకశిర ఎస్.వై.టి.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన పి. రజియా బాను రూపొందించిన 'ఆన్‌లైన్ సైబర్ నేరాలు' చిత్రానికి తృతీయ బహుమతిగా రూ.10 వేలు అందజేశారు. విజేతలకు కలెక్టర్ చెక్కులు ప్రదానం చేశారు. పోటీలకు ఎస్.టి.ఎస్.ఎన్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. సలీం బాషా, వైద్య ఆరోగ్యశాఖ నోడల్ అధికారి డా. మహేశ్వర మారుతి, జిల్లా విస్తరణ, మీడియా అధికారి సి. సుబ్రహ్మణ్యం, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎం. రామచంద్ర, అధ్యాపకులు డా. టి.టి.పి. మోహన్‌బాబు, డా. ఆర్. హైదర్ అలీ, డా. వి. చంద్రశేఖర్ నాయక్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎస్. ఫీరోజా బేగం, డా. మహేశ్వర మారుతి, సీడీపీఓ జయంతి, కళాశాలల ప్రిన్సిపాళ్లు, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ అధికారులు డా. ఎం. కృష్ణ నాయక్, ఎస్. యాసిన్ పీర్, అధ్యాపకులు, విద్యార్థులు, వాలంటీర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ క్రీడల్లో బంగారు పతకం..

మెరిట్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో మరో చిన్నారికి చోటు..
ప్రతిభావంతులైన చిన్నారులను అభినందించిన ఎస్పీ

అనంతపురం నవంబరు13, అమరావతి వెలుగు అనంతపురం నాల్గవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న పి. హిమావంత్‌రెడ్డి కుమారుడు జాతీయ స్థాయి క్రీడల్లో ప్రతిభ చాటాడు. హర్యానాలోని రోహ్‌తక్‌లో నిర్వహించిన ఒలింపిక్ నేషనల్ గేమ్స్ 2026-27లో 200 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం, లాంగ్‌జంప్‌లో రజత పతకం సాధించి సత్తా చాటాడు. అదేవిధంగా ఆయన కుమార్తె బానుజ తిరుపతిలో నిర్వహించిన 'నాట్యనీరాజనం-2' కార్యక్రమంలో ప్రతిభ కనబరిచి 'మెరిట్ బుక్ ఆఫ్ రికార్డ్'లో చోటు సంపాదించింది. వీరిద్దరూ తమ ప్రతిభతో అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం విశేషం. ఈ సందర్భంగా చిన్నారులు తల్లిదండ్రులతో కలిసి జిల్లా ఎస్పీ పి. జగదీష్‌ను కలిశారు. వారి విజయాలను అభినందించిన ఎస్పీ పతకాలు ధరింపజేసి ప్రోత్సహించారు. పోలీసు విధులు నిర్వహిస్తూనే పిల్లల ప్రతిభను ప్రోత్సహిస్తున్న హిమావంత్‌రెడ్డి కుటుంబాన్ని ప్రశంసించారు. క్రీడలు, కళలు, విద్యారంగాల్లో పిల్లలు రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. భవిష్యత్తులో అంతర్జాతీయ వేదికలపై కూడా విజయాలు సాధించి అనంతపురం జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



టీడీపీకి రాజీనామా..

వైఎస్సార్‌సీపీలో చేరిన మాజీ వార్డు సభ్యులు

అనంతపురం, నవంబరు 13, అమరావతి వెలుగు : అనంతపురం రూరల్ పంచాయతీలో తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు ఆ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. శుక్రవారం వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి సమక్షంలో టీడీపీ నాయకులు, మాజీ వార్డు సభ్యులు గంగాధర్, షేక్ షావలి, నాయకుడు మంజునాథ్ వైఎస్సార్ సీపీ కండువాలు కప్పుకున్నారు. అనంత వెంకటరామిరెడ్డి వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అనంత వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ బలపరిచే సర్పంచి, వార్డు అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మేయర్ రమేష్ గౌడ్, అనంతపురం రూరల్ పంచాయతీ నాయకులు మహేష్, సుధాకర్ రెడ్డి, నగేష్, అశోక్, శీనా తదితరులు పాల్గొన్నారు.




గ్రామ పంచాయతీ ఎన్నికలకు నగారా..

26న తొలి విడత పోలింగ్: కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం, నవంబరు 13, అమరావతి వెలుగు : గ్రామ పంచాయతీ రెండో సాధారణ ఎన్నికలు-2026కు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం తొలి విడత షెడ్యూల్‌ను విడుదల చేసింది. అనంతపురం జిల్లాలో 13 మండలాల పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. నవంబరు 15 నుంచి 17వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనుండగా, నవంబరు 26న పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ వివరాలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ వెల్లడించారు. నామినేషన్ల ప్రక్రియ నవంబరు 15న ప్రారంభమవుతుంది. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చు. 17వ తేదీ సాయంత్రం 5 గంటలకు నామినేషన్ల స్వీకరణ ముగుస్తుంది. 18న ఉదయం 8 గంటల నుంచి నామినేషన్ల పరిశీలన చేపడతారు. తిరస్కరణకు గురైన నామినేషన్లపై 19వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారికి అప్పీలు చేసుకోవచ్చు. 20న అప్పీళ్లను పరిష్కరిస్తారు. అభ్యర్థిత్వాల ఉపసంహరణకు నవంబరు 21న మధ్యాహ్నం 3 గంటల వరకు గడువు ఉంటుంది. అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు. నవంబరు 26న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ నిర్వహిస్తారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి, ప్రక్రియ పూర్తయిన వెంటనే ఫలితాలు వెల్లడిస్తారు. అదే రోజు ఉప సర్పంచి ఎన్నిక నిర్వహిస్తారు. అవసరమైతే నవంబరు 27న రీపోలింగ్ నిర్వహించేందుకు షెడ్యూల్‌లో అవకాశం కల్పించారు.



13 మండలాల్లో తొలి విడత ఎన్నికలు... జిల్లాలోని కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజన్ పరిధిలో కళ్యాణదుర్గం, బ్రహ్మసముద్రం, కంబదూరు, సెట్టూరు, కుందుర్పి, రాయదుర్గం, డి.హీరేహాల్, బొమ్మనహాల్, కనేకల్, గుమ్మగట్ట మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయి. అనంతపురం రెవెన్యూ డివిజన్ పరిధిలో అనంతపురం రూరల్, ఆత్మకూరు, రాప్తాడు మండలాలను తొలి విడతకు ఎంపిక చేశారు. మొత్తం 13 మండలాల్లో ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.

బాలల సంరక్షణకు... ప్రత్యేక చట్టాలు..

బాల్యవివాహాలతో అనర్థాలు

హిందూపురం, నవంబరు 13, అమరావతి వెలుగు : బాలల సంరక్షణకు ప్రత్యేక చట్టాలు అమలులో ఉన్నాయని, విద్యార్థి దశ నుంచే వాటిపై అవగాహన పెంపొందించుకోవాలని అదనపు జూనియర్ సివిల్ జడ్జి లలితా లక్ష్మి హారిక కోట సూచించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు శుక్రవారం అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాలలో 'సురక్షిత్ బచపన్ అభియాన్'లో భాగంగా న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడితే పోక్సో చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమాజంలో బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, 18 ఏళ్లలోపు బాలికలకు వివాహాలు జరిపించే ప్రయత్నాలు జరిగితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. బాల్యవివాహాల వల్ల అనేక అనర్థాలు చోటుచేసుకుంటాయని పేర్కొన్నారు. 14 ఏళ్లలోపు బాలబాలికలకు నిర్బంధ ఉచిత విద్య అందించే హక్కు ఉందని, వారితో పనులు చేయిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చట్టాలపై అవగాహన పెంచుకుని, ఇతరులకు కూడా వివరించి చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. విద్యార్థి దశలో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకుని తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలవాలన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో న్యాయమూర్తి మొక్కలు నాటారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నాగమణి, ఉప ప్రిన్సిపాల్ ఇందిర, లోక్ అదాలత్ పి.ఎల్.వి.లు మార్గదర్శి మాళప్ప, పరిగి సురేష్, కోర్టు సిబ్బంది రాజా తదితరులు పాల్గొన్నారు.



నల్లమాడ టీడీపీ సర్పంచి అభ్యర్థిగా...

డి.సూర్యనారాయణరెడ్డి

పుట్టపర్తి, నవంబరు 13, అమరావతి వెలుగు విలేకరి: శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గంలోని నల్లమాడ మేజర్ గ్రామ పంచాయతీ టీడీపీ సర్పంచి అభ్యర్థిగా డి. సూర్యనారాయణరెడ్డి (హెచ్‌పీ గ్యాస్ సూరి) పేరును మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి ప్రకటించారు. మండల పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ ద్వారా సేవలందిస్తున్న సూర్యనారాయణరెడ్డికి స్థానికంగా మంచి గుర్తింపు ఉందని పార్టీ నాయకులు తెలిపారు. ఆయన అభ్యర్థిత్వాన్ని ప్రకటించడంతో టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఇదే కార్యక్రమంలో బాసంవారిపల్లెకు చెందిన నల్లమాడ-2 అభ్యర్థి రాంప్రసాద్ బంధువులు కుంచపు దాసప్ప, కిష్టప్ప, ఎం.గోపాల్, రాములమ్మ, సాయమ్మ, చిన్నప్ప, గోపాలు తదితర పది కుటుంబాల సభ్యులు టీడీపీలో చేరారు. వారికి మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శంకర్, బి.కె. కేశవరెడ్డి, సలాం ఖాన్, పెద్దప్పయ్య నాయుడు, గన్‌రెడ్డి, రమణారెడ్డి, మైలే రామచంద్ర, బాబావలి, రాజారెడ్డి, కేశవులు, నాగే నాయక్, రాంప్రసాద్, ఫకీర్ నాయక్, గంగులప్ప, పల్లపు శ్రీరాములు, రెడ్డిపల్లి నాయుడు, మణికుమారి, ఎంపీటీసీ చినబాబు, రషీద్ ఖాన్, జేసీబీ చెన్నారెడ్డి, నరసింహులు, లక్ష్మన్న, ఈశ్వరయ్య, కృష్ణయ్యతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



శాసనసభ నమూనా సమావేశంలో విద్యార్థుల ప్రతిభకు పదును..

నియోజకవర్గ స్థాయికి ముగ్గురి ఎంపిక: ఎంఈఓ బొల్లే ప్రసాద్





పుట్టపర్తి, నవంబరు 13, అమరావతి వెలుగు విలేకరి : విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, శాసనసభ కార్యకలాపాలపై అవగాహన కల్పిస్తూ, నాయకత్వ లక్షణాలు, భావవ్యక్తీకరణ, తార్కిక ఆలోచనా శక్తిని పెంపొందించేందుకు మండల విద్యాశాఖ అధికారి బొల్లే ప్రసాద్ ఆధ్వర్యంలో మండలస్థాయి శాసనసభ నమూనా సమావేశ పోటీలు నిర్వహించారు. నవంబర్ 14వ తేదీ శుక్రవారం మండల వనరుల కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. శాసనసభలో జరిగే ప్రశ్నోత్తరాలు, ప్రజా సమస్యలపై చర్చలు, పాలకపక్షం--ప్రతిపక్షం పాత్రలు, సభా నియమావళి, ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై విద్యార్థులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య విలువలు, సభా మర్యాదలు, సమస్యలపై విశ్లేషణాత్మకంగా స్పందించే నైపుణ్యాలను ప్రదర్శించారు. వీటితోపాటు వ్యాసరచన, వక్తృత్వం, ప్రశ్నోత్తరాలు, చిత్రలేఖనం తదితర విభాగాల్లోనూ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పి. యజ్ఞవాన్ (8వ తరగతి), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, యనమలపల్లి ప్రథమ స్థానం సాధించగా, పి. భవిత (10వ తరగతి), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వెంగళమ్మ చెరువు ద్వితీయ స్థానం, డి. మేఘన, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వెంగళమ్మ చెరువు తృతీయ స్థానం సాధించారు. వీరిని తదుపరి నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు ఎంఈఓ బొల్లె ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాల పరిజ్ఞానంతో పాటు సమాజం, పాలన, ప్రజాస్వామ్య వ్యవస్థలపై అవగాహన కల్పించడం అవసరమన్నారు. శాసనసభ నమూనా సమావేశాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సభలో మాట్లాడే నైపుణ్యం, సమస్యలను విశ్లేషించి పరిష్కార మార్గాలను సూచించే సామర్థ్యం పెంపొందుతాయన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులతోపాటు పాల్గొన్న వారిని, వారికి మార్గదర్శకత్వం వహించిన ఉపాధ్యాయులను అభినందించారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా టి.డి. కేశవరెడ్డి, బి. సుధీర్ రాజు, అంజనేయులు వ్యవహరించగా, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బొల్లే వెంకటరత్నం పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు మున్సిపల్ కమిషనర్‌కు

న్యాయమూర్తుల సన్మానం

హిందూపురం నవంబరు13, అమరావతి వెలుగు : స్థానిక న్యాయస్థానానికి వెళ్లే మార్గంలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడంతో పాటు, కోర్టు ప్రాంగణంలో నీటి కనెక్షన్ సౌకర్యం కల్పించిన మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునను న్యాయమూర్తులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం జిల్లా అదనపు కోర్టు ప్రాంగణంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అదనపు న్యాయమూర్తి వెంకటేశ్వరరావు, సీనియర్ సివిల్ జడ్జి హేమలత, పీడీఎం కోర్టు న్యాయమూర్తి నిఖిల్‌రెడ్డి, ఏడీఎం కోర్టు న్యాయమూర్తి లలిత లక్ష్మి హారిక సమక్షంలో కమిషనర్‌ను సత్కరించారు. న్యాయస్థానాలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో మున్సిపల్ శాఖ అందించిన సహకారాన్ని న్యాయమూర్తులు అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మల్లికార్జున మాట్లాడుతూ.. న్యాయస్థానాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఇతర సౌకర్యాల కల్పనకు మున్సిపల్ శాఖ తరఫున ఎల్లప్పుడూ సహకరిస్తామని తెలిపారు. న్యాయస్థానాల అభివృద్ధికి తమ వంతు తోడ్పాటు కొనసాగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by : JANAPATI VENKATA RAMESH BABU, #1-1189-21A, NGO Colony, KADIRI - 515591, Anantapuramu (Dist.), AP (State) and Printed at M/s AK PUBLICATIONS, #1-1189-2A, NGO Colony, Kadiri - 515591, Anantapuramu (Dist), AP (State) and Published at #1-1189-21A, NGO Colony, Kadiri - 515591, Anantapuramu (Dist.), (A.P), Editor : JANAPATI VENKATA RAMESH BABU, RNI No. APTEL / 2022 / 85169, E-mail : amaravathivelugu@gmail.com, Cell: 9440814576